## క్లుప్తంగా

### పోలింగ్ కేంద్రాల తనిఖీ



బీఎల్‌ఓలతో మాట్లాడుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక పరిశీలకులు పోలా భాస్కర్

సంగం: సంగం జెడ్పీ హైస్కూల్‌లో ఉన్న పోలింగ్ కేంద్రాలను గురువారం ఓటర్ల జాబితా ప్రత్యేక పరిశీలకులు పోలా భాస్కర్ తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల జాబితాపై బీఎల్‌ఓలతో మాట్లాడారు. ఫారం 6, 7, 8పై చర్చించి పలు సూచనలు అందజేశారు. జీరో డోర్ నంబర్లు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలను బీఎల్‌ఓలు పాటించాలని సూచించారు. ఆయన వెంట ఆత్మకూరు ఆర్డీఓ మధులత, తహసీల్దారు నాగరాజు, డీటీలు అశోక్ కుమార్, ప్రవీణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

### భూముల రీసర్వే పరిశీలన



రీసర్వే ప్రక్రియను పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇస్తున్న డీఐటీఓ నరసింహమూర్తి

మర్రిపాడు: మండలంలోని డీసీపల్లి, బూదవాడ గ్రామాల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూముల రీసర్వేను మంగళవారం డీఐటీఓ నరసింహమూర్తి పరిశీలించి అధికారులకు సూచనలు అందజేశారు. డీఐటీఓ మాట్లాడుతూ డీసీపల్లిలో 7,137.2 ఎకరాల భూమికి 1,737 ఎకరాల్లో రీసర్వే ప్రక్రియ పూర్తయిందన్నారు. బూదవాడ రెవెన్యూ పరిధిలో 7,587.2 ఎకరాల్లో 2,810 ఎకరాల్లో రీ సర్వే పనులు పూర్తి చేశారని వివరించారు. రైతులు తమ ఆధార్ కార్డు జెరాక్స్, 2 ఫొటోలు, పొలం డాక్యుమెంట్లు, బ్యాంకు అకౌంట్ జెరాక్స్‌ను రీసర్వే చేస్తున్న అధికారులకు అందజేయాలని కోరారు.

### ఉత్సాహంగా ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్



కబడ్డీ పోటీల్లో తలపడుతున్న జట్లు

ఆత్మకూరు రూరల్: ఆత్మకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ ఆవరణలో రీజనల్ స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులకు స్పోర్ట్స్, గేమ్స్ నిర్వహించారు. తిరుపతి ఆర్‌జేడీ నిర్మల్‌కుమార్ ప్రియ ఈ పోటీలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈ రీజనల్ మీట్‌లో మొత్తం 315 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. వాలీబాల్, కబడ్డీ, షటిల్, బాల్ బ్యాడ్మింటన్, షాట్‌పుట్, లాంగ్ జంప్, రన్నింగ్ రేస్, చెస్, తదితర పోటీలను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ నాగేశ్వరరావు తెలిపారు. జోనల్ ప్రిన్సిపల్ సుధాకర్ రావు, పలు కళాశాలల పీడీలు వెంకటేశ్వరరావు, తిరుపతయ్య, వెంకటకృష్ణ, సందానీ షరీఫ్, సుభాష్, శ్రీదేవి, శైలజ, రమేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

### మహిళలకు చీరల పంపిణీ



పేద మహిళలకు చీరలు అందజేస్తున్న గోర్సా జయ

ఆత్మకూరురూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా నాయకురాలు గోర్సా జయ పలువురు పేద మహిళలకు గురువారం చీరలు పంపిణీ చేశారు. అంతకుముందు ఆమె రక్తదానం చేశారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా మహిళలకు ఉన్నత స్థానం కల్పిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే రాష్ట్ర మహిళలు సంపూర్ణ మద్దతు పలుకుతున్నారన్నారు. అమ్మ ఒడి, విద్యాదీవెన, పొదుపు రుణాల మాఫీ, పావలా వడ్డీ, ఇళ్ల పట్టాలు, వైఎస్సార్ ఆసరా, తదితర సంక్షేమ పథకాలు అన్ని మహిళలకే అందిస్తుండడంతో వారి ఆర్థిక పరిస్థితి కొంత మేర మెరుగైందన్నారు.

### ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత



బాధితుడికి సీఎంఆర్‌ఎఫ్ చెక్ అందజేస్తున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

సోమశిల: మండలంలోని సోమశిలకు చెందిన డాక్టర్ సీఎస్ మూర్తికి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి చేతుల మీదుగా రూ.4 లక్షల సీఎం సహాయనిధి చెక్కును గురువారం అందజేశారు. డాక్టర్ సీయస్ మూర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు చేయించిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



ఆత్మకూరు: విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేసిన దృశ్యం



రక్తదానం శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి



వైద్యశాల్లో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న మేకపాటి రాజారెడ్డి

# జగన్ పొలిటికల్ హీరో

- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి
- అంగరంగ వైభవంగా సీఎం పుట్టిన రోజు వేడుకలు

ఆత్మకూరురూరల్: కులమతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు పొలిటికల్ హీరో అని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి జగనన్న పుట్టిన రోజు వేడుకలను పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొలుత రక్తదాన శిబిరం ప్రారంభించారు. ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి రక్తదానం చేశారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందించే ట్యాబ్‌లను ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి లాంఛనంగా పంపిణీ చేశారు. మండలంలో మొత్తం 533 మంది విద్యార్థులకు ఈ ట్యాబ్‌లు పంపిణీ చేశారు. రూ.25 లక్షల విలువైన వైద్యం ప్రజలకు ఉచితంగా అందించేందుకు నూతన ఆరోగ్యశ్రీ కార్డులను ఎమ్మెల్యే మహిమలూరు పీహెచ్‌సీ డాక్టర్ ద్వారా పంపిణీ చేశారు. సంగం మండలం నీలాయిపాళెంలో నిర్మించనున్న నూతన దేవాలయానికి రూ.50 లక్షలు నిధులు మంజూరు చేయించి ఆ మంజూరు పత్రాన్ని ఆలయ కమిటీ వారికి సభాముఖంగా అందజేశారు. నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన 9 మంది బాధితులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.12.80 లక్షల చెక్కులను ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి బాధిత కుటుంబాల వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డాక్టర్ ఆదిశేషయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకట రమణమ్మ, వైస్ చైర్మన్లు డాక్టర్ కేవీ శ్రావణ్‌కుమార్, షేక్ సర్దార్, ఎంపీపీలు కేతా వేణుగోపాల్ రెడ్డి, బోయిళ్ల పద్మజారెడ్డి, తూమాటి విజయభాస్కర్ రెడ్డి, సంగం, మర్రిపాడు నాయకులు రఘునాథరెడ్డి, బొర్రా సుబ్బిరెడ్డి, గంగవరపు శ్రీనివాసులునాయుడు, రాజేంద్రనాయుడు, మోహన్ రెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, సయ్యద్ జమీర్, కె చిన్నపరెడ్డి, నోటి వినయ్‌కుమార్ రెడ్డి, కొప్పోలు వెంకటేశ్వర్లు, కలాం, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

**ఐదేళ్లలోనే ప్రజల జీవన ప్రమాణాల పెంపు**

- ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: రాష్ట్రంలో ఐదేళ్లలోపే ప్రజల జీవన ప్రమాణాలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి అన్నారు. అటువంటి నేత పుట్టిన రోజు వేడుకలు రాష్ట్ర ప్రజలకు వేడుకగా మారిందన్నారు. పట్టణంలోని ముసునూరులో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. దివంత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కోట్లాది మంది హృదయాల్లో దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి శాశ్వత స్థానం సంపాదించుకున్నారన్నారు. తండ్రిని మించిన తనయుడిగా వైఎస్ జగన్ ఎదగడం సాధారణ విషయం కాదని, డాక్టర్ వైఎస్సార్ కన్న కలలను నిజం చేస్తున్న వ్యక్తి వైఎస్ జగన్ అన్నారు. ఏఎంసీ చైర్మెన్ సన్నిబోయిన ప్రసాద్‌యాదవ్, వైఎస్సార్‌సీపీ నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనమర్లపూడి వెంకట నారాయణ, కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, పందిటి కామరాజు, గంధం ప్రసన్నాంజనేయులు, నెల్లూరు వెంకటేశ్వరరెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్లు, వార్డు ఇన్‌చార్జి, రాష్ట్ర, జిల్లా, పట్టణ కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**జగనన్న రాష్ట్ర ప్రజల వరం**

- మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

వరికుంటపాడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల వరమని ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి అన్నారు. నిరంతరం పేద ప్రజల సంక్షేమం కోసం పరితపించే రాష్ట్ర ముఖ్య మంత్రి జన్మదిన వేడుకలను గురువారం నాయకులు, కార్యకర్తల, అభిమానులతో కలిసి స్థానిక పంచాయతీ బస్టాండ్ సెంటరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 51 కిలోల భారీ కేక్‌ను కట్ చేశారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు రొట్టెలు, పండ్లు పంచి పెట్టారు. జెడ్పీటీసీ మోదీ రామాంజనేయులు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గానుగపెంట ఓబుల్‌రెడ్డి, జెడ్పీ కో-ఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ అలీఅహ్మద్, నాయకులు ఏ భాస్కరరెడ్డి, ఎం.సుబ్బారెడ్డి, జి.బాలకృష్ణారెడ్డి, డి.గురవారెడ్డి, పీసీ అల్లూరిరాజు పాల్గొన్నారు.

**సంగంలో..**

సంగం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక బస్టాండ్ సెంటర్లో వైఎస్సార్‌సీపీ నాయకులు భారీ కేక్‌ను కట్ చేసిఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ కంటాబత్తిన రఘునాథ్‌రెడ్డి, నాయకులు రాంబాబు, పెంచలరెడ్డి, దుగ్గి అనిల్, రవీంద్రబాబు, మల్లి, జహంగీర్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

**చేజర్లలో..**

చేజర్ల: మండలంలో గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి కేక్ కట్ చేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పి.చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా యువజన విభాగ కార్యదర్శి షేక్ మహమ్మద్ రఫీ, జిల్లా సాంస్కృతిక విభాగ కార్యర్శి ఎం.వెంకటరరత్నం నాయుడు, జిల్లా ప్రచార కమిటీ జనరల్ సెక్రటరీ తేళ్ల శేఖర్‌రెడ్డి, ప్రచార కమిటీ కార్యదర్శి వై పెంచలయ్య మండల నాయకులు ఆనంద్ రెడ్డి, మస్తాన్ రెడ్డి, వావిలేరు, యనమదల సర్పంచ్‌లు రాంబాబు, సుందరరామిరెడ్డి, బోడిపాడు మాజీ సర్పంచ్ బి.మాలకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మర్రిపాడులో..**

మర్రిపాడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బొర్రా సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, జేసీఎస్ కన్వీనర్ ఎస్ మోహన్‌రెడ్డి, బూత్ కమిటీ మేనేజర్ రేవూరు వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, యు శ్రీనివాసులరెడ్డి, మౌలాలి, చంద్రా నారాయణ స్వామి, పీ సుధాకర్ తదితరులు ఉన్నారు.

**అనంతసాగరంలో..**

సోమశిల: అనంతసాగరం మండలం సోమశిలలో గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. సోమశిల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్వీట్లు పంచి పెట్టారు. పడమటికంభంపాడు సచివాలయంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం జగనన్న ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో గ్రామ సచివాలయాల కన్వీనర్ బట్రెడ్డి పోలిరెడ్డి, జిల్లా బీసీ సెల్ జాయింట్ సెక్రటరీ ముక్కు మస్తాన్‌గౌడ్, జిల్లా మైనార్టీ జాయింట్ సెక్రటరీ షేక్ కాలేషా, సోమశిల సర్పంచ్ చలంశెట్టి పెంచలయ్య, ఎంపీటీసీ ఎస్ రాధా, ఉపసర్పంచ్ రత్నారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**దగదర్తిలో..**

కావలి: దగదర్తిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. సీఎం చిత్రపటం, వైఎస్సార్‌సీపీ జెండా కేక్‌ను ఎంపీపీ తాళ్లూరు ప్రసాద్‌నాయుడు నాయకులు, కార్యకర్తల కేరింతలు, జయహో జగన్ నినాదాలు నడుమ కట్ చేశారు. కేక్‌ను నాయకులకు, కార్యకర్తలకు తినిపించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

**బిట్రగుంటలో..**

బిట్రగుంట: బోగోలు మండలంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు మద్దిబోయిన వీరరఘు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ పథకాల లబ్ధిదారులు గ్రామాల్లో కేక్‌లు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. బోగోలులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి జై జగన్ నినాదాలతో హోరెత్తించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు తూపిరి పెంచలయ్య, పత్రి అంకులయ్య, మేకల శ్రీనివాసులు, సుందర్‌రాజు, నాయబ్ రసూల్, నర్సింహారెడ్డి, గండూరి శ్రీనివాసులు, మన్సూర్‌బాషా, షమీవుల్లా, షేక్ రఫీ, నవాజ్, శేఖర్, నిర్మల్, మేకల సాల్మన్‌రాజు, గోగుల రాజయ్య, దాసరి సురేష్, పాపయ్య, కుందుర్తి శ్రీనివాసులు, సూరపనేని శ్రీనివాసులు, గోపిశెట్టి వెంకయ్య, తోటపల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

**అల్లూరులో..**

అల్లూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యుడు నీలం సాయికుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఇస్కపల్లిలో ఎంపీపీ శశిరేఖ, రూరల్ అధ్యక్షుడు బీద రమేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పిల్లలకు పంచిపెట్టారు. అల్లూరు కోనేటి సెంటర్‌లో సచివాలయం-1 కన్వీనర్ షేక్ జంషీర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి 30 మంది పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు దండా కృష్ణారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ ఊటు శ్రీకాంత్‌రెడ్డి, వెస్ట్ సొసైటీ చైర్‌పర్సన్ భక్తవత్సలరెడ్డి పాల్గొన్నారు.

**వరికుంటపాడులో..**

వరికుంటపాడు: మండలంలోని పలు గ్రామాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను గురువారం కేక్‌కట్ చేసి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. వరికుంటపాడులో జెడ్పీటీసీ రావిళ్ల నాగేంద్ర, సొసైటీ డైరెక్టర్ గుంటుపల్లి రామాంజనేయులు, మహిళా నాయకురాలు బత్తిన కొండమ్మ కేక్ కట్ చేసి పంచి పెట్టారు. కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాగంటి శ్రీనివాసులు, మాజీ ఏఎంసీ డైరెక్టర్ దాసరి ఎర్రాఓబయ్య, నాయకులు మండలపు తిరుపతినాయుడు, దారపనేని చెన్నారాయుడు, బాదం వెంకటనారాయణరెడ్డి, గడగట్ల మల్లికార్జున, రాయవరపు మధుసూదన్‌రావు, మేడసాని చెన్నకేశవులు, యరగాటి మాలకొండారెడ్డి, కుందూరు కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

**దుత్తలూరులో..**

దుత్తలూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు దుత్తలూరు సెంటర్లో గురువారం పార్టీ మండల అధ్యక్షుడు దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ లెక్కల లక్ష్మీకాంతమ్మ, సర్పంచ్‌లు యనమల సుబ్బమ్మ, తిప్పిరబోయిన వెంగయ్య, నందిపాడు సొసైటీ అధ్యక్షుడు మండ్ల శ్రీనివాసులు, జేసీఎస్ మండల కన్వీనర్ అన్నంరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యుడు మౌలాలి, నాయకులు ఎల్వీ కొండారెడ్డి, గంగాధర్, శ్రీహరినాయుడు, జయరామిరెడ్డి, రామకృష్ణారెడ్డి, చైతన్య, సురేంద్ర, వెంగళరెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**కలిగిరిలో..**

కలిగిరి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కాటం రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల యూత్ కన్వీనర్ కోడూరు కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు ములకా శ్రీనివాసులురెడ్డి, బొర్రా మస్తానారెడ్డి, దగ్గుమాటి ఆదిశేషారెడ్డి, పట్టణ అధ్యక్షుడు బండారు మల్లికార్జున్, స్థానిక నాయకులు రాధాకృష్ణారెడ్డి, మోహన్, మనోహర్, మధుసూదన రెడ్డి, ఇర్మియ, ఖాజామొయినుద్దీన్, వేమనారాయణ, రవి, ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**వింజమూరులో..**

వింజమూరు బంగ్లా సెంటరులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రేవునూరి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. బాణసంచా కాల్చి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గణపం బాలకృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మలిరెడ్డి విజయ్‌కుమార్‌రెడ్డి, స్థానిక నాయకులు మద్దూరి లక్ష్మీప్రసాద్‌రెడ్డి, నీలం సంజీవ రెడ్డి, అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, పల్లా ప్రసాద్, హర్షవర్ధన్‌రెడ్డి, మద్దూరి బాలకృష్ణారెడ్డి, వినోద్‌కుమార్ రెడ్డి, నజీర్‌బాషా, సుధాకర్‌రెడ్డి, రాజు, కొండారెడ్డి, కొండపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**జలదంకిలో..**

జలదంకి: మండలంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం స్థానిక బస్టాండ్ సెంటర్లో వేడుకగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి పెట్టారు. తొలుత జలదంకి బస్టాండ్ సెంటర్లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి, సొసైటీ చైర్మన్ కేతిరెడ్డి రవీంద్రరెడ్డి, నాయకులు రావి ప్రసాద్‌నాయుడు, గుర్రం జగ్గయ్యనాయుడు, గండు కృష్ణారెడ్డి, ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి, ఎస్వీ శేషారెడ్డి, దామెర్ల దేవదాస్, కొర్పిపాటి రామిరెడ్డి, గుమ్మడి రమేష్, రామాల రమేష్‌రెడ్డి, బోడిమండ్ల కృష్ణారెడ్డి, నన్నూరి ఆరోన్, వల్లంరెడ్డి నరసారెడ్డి, పులిం బాబుల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**కొండాపురంలో**

కొండాపురం: మండలంలోని అన్ని గ్రామాల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ప్రజలు పండగ వేడుకగా జరుపుకున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు చిమ్మిలి రవీంద్ర ఆధ్వర్యంలో కొండాపురంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి పెట్టారు. ఎంపీపీ బొడ్డు అనూరాధ, గుడవల్లూరు సొసైటీ అధ్యక్షుడు కర్తం శ్రీనివాసులరెడ్డి, నాయకులు కమలాకర్, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

**సీతారామపురంలో..**

సీతారామపురం: సీతారామపురం బస్టాండ్ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు చింతంరెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు దుగ్గిరెడ్డి గురవారెడ్డి, ఎంపీటీసీ పి అల్లూరురాజు, సొసైటీ అధ్యక్షుడు గోరంట్ల తిరుపాలు, మాజీ ఎంపీటీసీ తిరుపతయ్య, అయ్యవారిపల్లె సర్పంచ్ దుర్గా ప్రసాద్, కో-ఆప్షన్ సభ్యులు హైదర్‌వలి, వెంకటరెడ్డి, ప్రసాద్, సతీష్, అలీ అహమ్మద్, రమణయ్య, ప్రకాశం, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.



సంగం: కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



చేజర్ల: కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ తుమాటి



మర్రిపాడు: కేక్ కట్ చేస్తున్న నాయకులు



సోమశిలలో సీయం జన్మదిన వేడుకలు



దగదర్తిలో ఎంపీపీ తాళ్లూరు ప్రసాద్ నాయుడు



బిట్రగుంట: కేక్ తినిపించుకుంటున్న నాయకులు



అల్లూరు: కేక్ కట్ చేస్తున్న నాయకులు



వరికుంటపాడు: కేక్ కట్‌చేస్తున్న నాయకులు



సీతారామపురం: కేక్ కట్ చేస్తున్న మేకపాటి రాజగోపాల్ రెడ్డి, నాయకులు



దుత్తలూరు: కేక్ కట్ చేస్తున్న నాయకులు



కలిగిరి: కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంటున్న నాయకులు, అభిమానులు



వింజమూరులో కేక్ కట్ చేస్తున్న నాయకులు, అభిమానులు



జలదంకి: బస్టాండ్ సెంటర్లో కేక్ కట్ చేస్తున్న నాయకులు

## నాన్ లోకల్ రాజకీయ నేతలను తరిమికొట్టాలి

- ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: పక్క రాష్ట్రంలో ఉంటూ చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ చదువుకునే పిల్లల నుంచి పింఛన్ తీసుకునే వృద్ధుల వరకు రాష్ట్ర ప్రజలపై అనునిత్యం విషం చిమ్ముతున్నారని, వీరిని రాబోయే ఎన్నికల్లో తరిమికొట్టాలని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలోనే ఉంటూ రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. భవిష్యత్ తరాలకు సంపదను తయారు చేస్తున్న జగనన్నను ప్రతి ఒక్కరం అధికారంలోకి తెచ్చుకునేందుకు కృషి చేయాలన్నారు. పట్టణంలోని 15వ వార్డులో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయి పదేళ్లు అవుతున్నా.. ఇంత వరకు చంద్రబాబు, పవన్ హైదరాబాద్ వదిలి ఏపీ ఎందుకు రాలేదో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. మీడియా ద్వారా రాష్ట్రంపై విషం చిమ్మే రామోజారావు, రాధాకృష్ణకు కూడా ఏపీలో స్థిర నివాసం లేదని, వాళ్లంతా నాన్ లోకల్స్ అని ఎమ్మెల్యే తెలిపారు. కరోనా సమయంలో కూడా ఈ నాయకులు, ఈ మీడియా ప్రతినిధులు రాష్ట్రంలోకి వచ్చి ప్రజలకు ఏదైనా సాయం చేశారా? ఎలా ఉన్నారని అడిగిన పాపాన పోలేదన్నారు. 2014 ఎన్నికలకు ముందు చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఇద్దరూ కలిసి ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేదో నిలదీయాలన్నారు. పొరుగు రాష్ట్రంలో ఉంటూ అధికారం కోసం వచ్చే ఈ పార్ట్‌టైమ్ లీడర్లు ఎన్నికల వేళ ఇచ్చే తప్పుడు హామీలను నమ్మితే మరోసారి దివాళా తీస్తామన్నారు. సమాజంలో నెలకొన్న హెచ్చు,తగ్గులు తగ్గించడానికి జగన్ ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, కలికి ప్రభాకర్‌రెడ్డి, పూనూరు శివకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

### నేడు మున్సిపల్ అత్యవసర సమావేశం

ఆత్మకూరు రూరల్: ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకట రమణమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం అత్యవసర సమావేశం నిర్వహించనున్నట్లు కమిషనర్ బి నాగేశ్వరరావు గురువారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీలోని ఎంజీఆర్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే ఈ అత్యవసర సమావేశానికి కౌన్సిలర్లు అందరు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు.

### 28న మండల సమావేశం

ఆత్మకూరురూరల్: ఆత్మకూరు మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 28న ఉదయం 10.30 గంటలకు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జరుగుతుందని ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించే సమావేశంలో అజెండాలోని అంశాలతో పాటు అధ్యక్షుడి అనుమతితో ఇతర అంశాలు కూడా చర్చిస్తామన్నారు. అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు.

## విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ



ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ తాళ్లూరు ప్రసాద్ నాయుడు



విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేసిన నాయకులు

కావలి: దగదర్తి మండలంలోని విద్యార్థులకు గురువారం ఎంపీపీ తాళ్లూరు ప్రసాద్ నాయుడు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని విద్యార్థులకు ట్యాబ్‌లు అందించడం శుభ పరిణామమని ఎంపీపీ అన్నారు. పేద కుటుంబాలకు చెందిన పిల్లలు కూడా పోటీ ప్రపంచంలో అన్ని అంశాలపై అవగాహన ఏర్పరచుకోవడానికి, పదునైన ఆలోచనలతో పట్టుదలగా చదువుకోవడానికి ట్యాబ్‌లు దోహదపడుతాయని ఎంపీపీ చెప్పారు.

**పేదరికాన్ని రూపుమాపడం విద్యతోనే సాధ్యం**

అల్లూరు: పేదరికాన్ని రూపుమాపడం విద్యతోనే సాధ్యని వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ సభ్యుడు నీలం సాయికుమార్ తెలియజేశారు. గురువారం స్థానిక బోర్డ్ స్కూల్‌లో రాష్ట్ర ప్రభుత్వం 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. మండలంలోని 250 మంది విద్యార్థులకు ఉచిత ట్యాబ్‌లు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శశిరేఖ, నాయకులు భక్తవత్సలరెడ్డి, చెంతాటి కరుణాకర్, నిమ్మల భాస్కర్, దాసరి వెంకటరణయ్య, షేక్ రసూల్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

**250 మందికి ట్యాబ్స్ అందజేత**

సోమశిల: అనంతసాగరం విద్యావనరుల కేంద్రంలో గురువారం ఎంఈఓ-2 కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రధానోపాధ్యాయులకు ట్యాబ్‌లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ 8వ తరగతి విద్యార్థులు 250 మందికి ట్యాబ్‌లు అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఆర్‌పీ సురేష్‌కుమార్ పాల్గొన్నారు.